క్లుప్తంగా

విద్యా రంగానికి పెద్దపీట



మండల వనరుల కేంద్రంలో గ్లాసులు అందిస్తున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్

పెరవలి: ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తుందని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ తెలిపారు. పెరవలి మండల వనరుల కేంద్రంలో గురువారం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు స్టీల్ గ్లాసులను అందించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ఉదయం విద్యార్థులకు రాగి జావ అందిస్తున్నారన్నారు. దీనికిగాను మండలంలోని 48 పాఠశాలలకు చెందిన 4,219 మంది విద్యార్థులకు రూ.1.85 లక్షల విలువైన గ్లాసులు అందిస్తున్నామన్నారు. శిక్షణలో ఎంఈఓ హైమావతి మాట్లాడుతూ పాఠశాలలో సామాజిక తనిఖీ జరిగినప్పుడు తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలన్నారు. ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్ నరసింహారావు, ఆర్పీ రమేష్ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం సర్వే



సర్వే చేయిస్తున్న తహసీల్దార్ రాజరాజేశ్వరి

పెరవలి: ఖండవల్లికి చెందిన దళితుల శ్మశాన వాటికను ఓ రైతు ఆక్రమించుకున్నాడని పలువురు ఫిర్యాదు చేయటంతో గురువారం అధికారులు సర్వే చేశారు. తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ అన్నవరప్పాడు, ఖండవల్లి గ్రామాల మధ్య ఈ శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని ఆరోపణలు రావటంతో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఆక్రమణకు గురైనట్లు రుజువైతే దానిని శ్మశాన వాటికకు అప్పగిస్తామన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల పర్యవేక్షణలో ఈ కొలతలు వేశామన్నారు. ఎస్సై ఎం.సూర్యభగవాన్ తదితరులు పాల్గొన్నారు.

బోర్ల పరిశీలన

పెరవలి: వైఎస్సార్ జలకళలో వేసిన బోర్లను గురువారం ఉపాధి పథకం అధికారులు పరిశీలించారు. మండలంలో 35 బోర్లు వేయగా వీటిని గ్రామాల వారీగా ఆడిట్ చేశారు. ఎస్ఆర్పీ మాధవరావు మాట్లాడుతూ ప్రతి బోరును పరిశీలించి ఆమోదిస్తున్నామన్నారు. ఒక్కో బోరుకు ప్రభుత్వానికి రూ.1.80 లక్షలు అయ్యిందని అన్నారు. డీఆర్పీ సత్యనారాయణ, టీఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

తాళ్లపూడి: తుపాకులగూడెం గ్రామానికి చెందిన గంగనకుర్తి రత్నాజీరావు క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం మండల మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సాయం అందజేశారు. మానవత అధ్యక్షుడు జె.వెంకటేశ్వరరావు రూ.5 వేలు ఇచ్చారు. సంస్థ సభ్యులు వి.చంద్రయ్య, సీహెచ్ ఆంజనేయులు, సనపల రాజశేఖర్, కొండేపాటి రమేష్, బాలం మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో రికార్డుల పరిశీలన

గోపాలపురం: కోమటికుంటలో 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను తనకు సంబంధించిన స్థలంలో నిర్మించారంటూ ఓ రైతు కోర్టుకు వెళ్లారు. దీనిపై గురువారం కొవ్వూరు ఆర్డీఓ ఎస్.మల్లిబాబు విచారణ చేపట్టారు. సబ్ స్టేషన్ నిర్మించిన స్థల పత్రాలను పరిశీలించి భూ సర్వే నిర్వహించారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన సర్వే నంబర్‌లో మాత్రమే విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించినట్లు నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు ఆర్డీఓకు వివరించారు. ఎలక్ట్రికల్ ఏఈ వై.మల్లేశ్వరరావు, తహసీల్దార్ బి.రవీంద్రనాథ్ ఉన్నారు.

30న చలో రాజమహేంద్రవరం

నల్లజర్ల: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల సాధనకు ఈ నెల 30న చలో రాజమహేంద్రవరం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ ఉద్యోగుల కొయ్యలగూడెం యూనిట్ అధ్యక్షుడు, నల్లజర్ల తహసీల్దార్ వర్దనపు కిశోర్ కుమార్ తెలిపారు. రాష్ట్ర సంఘ అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ అధ్యక్షతన రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నల్లజర్ల: అనంతపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో 33 కేవీ కొత్త బ్రేకర్ నిర్మాణం జరుగుతోంది. దీని దృష్ట్యా అనంతపల్లి, చోడవరం, కృష్ణమ్మగూడెం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఆ శాఖ ఏఈ బాపిరాజు తెలిపారు.

పెరవలి: కానూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదు. ఈ విషయాన్ని డీఈ వీరభద్రరావు తెలిపారు. కానూరు, నడుపల్లి, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు వినియోగదారులు సహకరించాలన్నారు.

కొవ్వూరు: దేచెర్ల 33/11 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వార్షిక మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సరఫరా ఉండదని ఈఈ బి.వీరభద్రరావు తెలిపారు. ఐ.పంగిడి ఇండస్ట్రియల్ ఫీడర్, 11 కేవీ దేచెర్ల, ధర్మవరం ఫీడర్లకు సరఫరా నిలిపివేస్తామన్నారు.

అభివృద్ధి పనులకు ఆమోదం

- అజెండాలో 14 అంశాలకు ఆమోద ముద్ర
- కొవ్వూరులో మున్సిపల్ సమావేశం





సమావేశానికి హాజరైన సభ్యులు.
(అంతరచిత్రం) కౌన్సిల్‌లో మాట్లాడుతున్న చైర్ పర్సన్ రత్నకుమారి

కొవ్వూరు: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆమోద ముద్ర పడింది.. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు పలు అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ బావన రత్నకుమారి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మొత్తం అజెండాలో 16 అంశాలను ప్రవేశపెట్టగా 14 అంశాలను ఆమోదించారు. పట్టణంలో సెంట్రల్ డివైడర్‌పై పనులకు కేటాయించిన నిధులతో ఏ ఏ పనులు చేపడతారో సరైన అంచనాలు తయారు చేయాలని సీనియర్ సభ్యులు కోడూరి శివ రామకృష్ణ, సూరపనేని చిన్ని సూచించారు. దీంతో ఈ రెండు అంశాలను వాయిదా వేశారు. మూడో వార్డులో తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటుకు రూ.50 వేలు, మూడో వార్డు, ఇందిరమ్మ కాలనీల్లో రెండు చేతి పంపుల ఏర్పాటుకు సభ్యులు ఆమోదం తెలిపారు. 22వ వార్డు అవులవారి వీధిలో పైప్‌లైన్ పనులు రూ.4.20 లక్షలతో చేపట్టనున్నారు. బాపూజీ కూరగాయల మార్కెట్‌లో ఏఎంసీ కార్యాలయానికి ఐదు శాతం అదనపు అద్దెను రెండేళ్ల పాటు పొడించే విధంగా తీర్మానించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఇటీవల వేసిన బీటీ రోడ్డుకు రూ.18.25 లక్షల పరిపాలనా ఆమోదం తెలిపారు. 21వ వార్డు అచ్చాయమ్మ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా డ్రైన్ల నిర్మాణానికి రూ.4 లక్షలు, అదే వార్డులో స్కూల్ వద్ద కల్వర్టుకు రూ.98,500 కేటాయించారు. మూడో వార్డులో సీసీ డ్రైన్ల నిర్మాణానికి రూ.5.5 లక్షలు ఏదైనా గ్రాంటు నుంచి ఖర్చు చేసేందుకు ఆమోదించారు. శ్రీరామకాలనీకి ఆనుకుని ఉన్న గామన్ ఇండియా హైవే రహదారి వారు ఏర్పాటు చేసిన అప్రోచ్ రోడ్డు వద్ద డ్రైన్ నిర్మాణం చేపట్టాలని హైవే అధికారులను కోరేందుకు తీర్మానం చేశారు. పట్టణ బైపాస్ రోడ్డులో కాటన్ విగ్రహం వద్ద, రాజీవ్ కాలనీలో చెత్తను, డెబ్రీస్‌ను వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌కు తరలించేందుకు రూ.5 లక్షలు కేటాయించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి ఏడో వార్డులో సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.3.66 లక్షలు మంజూరు చేశారు. పాత రైలు వంతెన సమీపంలో 9.90 ఎకరాల భూమిని అఖండ గోదావరి సాంస్కృతిక, కుటుంబ వినోద కేంద్రంగా నిర్మాణానికి ఈ భూ బదాయింపునకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇదిలా ఉంటే ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సిన సమావేశం 45 నిమిషాలు ఆలస్యం కావడంపై పలువురు ప్రశ్నించారు. వైస్ చైర్‌పర్సన్లు మన్నె పద్మ, గంధ్రోతు అంజనీదేవి, కమిషనర్ బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి



తెలికిచెర్లలో లబ్ధిదారుల జియో ట్యాగింగ్ చేస్తున్న ఏఈ శివ

నల్లజర్ల: నవరత్నాలు– అందరికీ ఇళ్లు కార్యక్రమంలో రెండో దశ పనులు ఈ నెలాఖరు నుంచి ప్రారంభమవుతాయని గృహ నిర్మాణ శాఖ ఏఈ శివ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో లబ్ధిదారుల జియో ట్యాగింగ్ ఆవపాడు, తెలికిచెర్ల, దూబచర్లలో పూర్తయ్యిందన్నారు. ఈ పనులను ఆయన పరిశీలించి మాట్లాడుతూ జియో ట్యాగింగ్ పూర్తయిన గ్రామాల్లో గృహ నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. వీరికి ప్రభుత్వం రూ.1.80 లక్షల రుణ సహాయం అందిస్తుందన్నారు. లేఅవుట్లలో తాగునీరు, విద్యుత్ సరఫరా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులకు 100 బస్తాల సిమెంట్, 450 కిలోల ఇనుము అందిస్తామన్నారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం అందించే రూ.1.80 లక్షల రుణ సాయంలో తగ్గిస్తామన్నారు. సమీప రీచ్‌ల నుంచి ఇసుక ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తామన్నారు. తెలికిచెర్లలో సర్పంచ్ బండి చిట్టీ, ఉప సర్పంచ్ నక్కా పండు తదితరులు పాల్గొన్నారు.

క్వారీల తవ్వకాలకు అనుమతులు

దేవరపల్లి: దుద్దుకూరులో క్వారీల తవ్వకాలకు అనుమతి కోరుతూ గ్రామానికి చెందిన శ్రీవాసవీ గ్రానైట్ యజమాని ఎం.శ్యామలాదేవి ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తును పరిశీలించిన అధికారులు గురువారం దుద్దుకూరులో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. గ్రామస్తులు, ప్రజా సంఘాలు, క్వారీ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల అభిప్రాయాలను తీసుకున్నారు. క్వారీల తవ్వకానికి ప్రజల నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో లీజుకు ఇవ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. దుద్దుకూరు పంచాయతీ పరిధిలో ఐదు, కొవ్వూరు మండలం ఆర్లమ్మ క్వారీ ప్రాంతంలో రెండు క్వారీల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ అశోక్, తహసీల్దార్లు ఎం.రామకృష్ణ, నాయక్ పాల్గొన్నారు.

WANTED TEACHERS

Pre-Primary -	Female Teachers (to teach all subjects)	- 4
	Vice - Principal (Female)	- 1
Primary	Female Teachers (to teach all subjects)	- 4
	Vice - Principal (Female)	- 1

HIGH SCHOOL 6th , 7 th
HINDI - 1 , MATHS - 1 ,
SOCIAL - 1 , ENGLISH - 1

HIGH SCHOOL (8th , 9th, 10 th)
HINDI - 1, MATHS - 1,
P.S - 1, COMPUTER & DTP OPERATOR -1

Preference will be given to Experienced. Fluent in English. Trained Teachers salary is not a constraint for the right- candidates
Send your resume to:-
pericherla.prkraju@gmail.com
or whats app- 8985985269
Walk in interviews on April 30th , May 1st, 2nd.
Time..8:00am to 6:00pm

SWARNA BHARATHI E.M. HIGH SCHOOL,
DHARMAVARAM -KOVVUR MANDAL - E.G. DIST-

కనీస సమాచారం ఇవ్వకుంటే ఎలా!

- అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- వాడీవేడిగా మండల పరిషత్తు సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్

పెరవలి: ప్రభుత్వ పథకాల అమలులో కనీసం సమాచారం ఇవ్వకుంటే ఎలా అంటూ మత్స్యశాఖ అధికారుల తీరుపై పలువురు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ అధ్యక్షతన వాడీవేడిగా జరిగింది. మత్స్య శాఖ ఆధ్వర్యంలో అనేక పథకాలు అమలు అవుతున్నాయని, వాటిని కనీసం ప్రజాప్రతినిధులకు తెలపకపోవడం దారుణమని ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్ అన్నారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు రాకుండా దిగువ శ్రేణి సిబ్బందిని పంపడం సరికాదని ఎంపీటీసీ సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వేంద్ర శ్రీను, సర్పంచులు నిలదీశారు. మిషన్ వాత్సల్య పథకంలో దరఖాస్తుకు లబ్ధిదారులను కార్యాలయానికి పంపితే గడువు అయిపోయిందని పంపించేస్తున్నారని పలువురు నిలదీశారు. దీనిపై ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ పథకం నిరంతర ప్రక్రియ అని, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జలసిరి పథకంలో బోర్లు వేశారని, విద్యుత్తు కనెక్షన్ ఇవ్వమంటే ఆ శాఖ ఏఈ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. వైఎస్సార్ ఆసరా పథకంలో ప్రభుత్వం నిధులు విడుదల చేసినా లబ్ధిదారులకు నేటికీ అందలేదని అన్నారు. ఎంపీడీఓ రమేష్ మాట్లాడుతూ సమావేశాలకు రాని మండల అధికారులపై నేరుగా ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. మండలంలో 1,934 ఇళ్లు మంజూరయ్యాయని, ఇందులో 437 ఇళ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని ఆ శాఖ అధికారులు తెలిపారు. గ్రామాల్లో అక్రమ లేఅవుట్‌లు వేస్తున్నారని, ఇది పంచాయతీ అధికారులకు సంబంధం లేదా అంటూ పలువురు ప్రశ్నించారు. దీనిపై ఈఓపీఆర్డీ నర్సింహమూర్తి మాట్లాడుతూ అనధికార లేఅవుట్‌లు ఉంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. తహసీల్దార్ టి.రాజరాజేశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు కొమ్మిశెట్టి రామాంజనీ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

నిడదవోలు రూరల్: మండలంలో వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ టి.మూర్తిబాబు గురువారం తెలిపారు. అట్లపాడు (బీసీ–డీ), ఉనకరమిల్లి (ఎస్సీ), తాళ్లపాలెం, తాడిమళ్ల (జనరల్), సింగవరం (బీసీ–డీ) స్థానాల్లో వలంటీర్లను భర్తీ చేస్తామన్నారు. మే 1వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

గోపాలపురం: స్థానిక 133 కేవీ విద్యుత్ కేంద్రం వద్ద శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట వరకూ విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహిస్తారు. ఈ విషయాన్ని గురువారం నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సీజీఆర్ఆర్ ఎఫ్ చైర్మన్, రిటైర్డ్ జడ్జి బి.సత్యనారాయణ నేతృత్వంలో సదస్సు జరుగుతుందన్నారు. వినియోగదారుల సమస్యలను సదస్సులో తెలియజేయవచ్చన్నారు.

ప్రకటన

నా క్లయింటు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నల్లజర్ల మెయిన్ బ్రాంచ్ వారు ... పశ్చిమగోదావరిజిల్లా (ప్రస్తుత తూర్పుగోదావరిజిల్లా) నల్లజర్ల మండలం, శ్రీ అనంతపల్లి సబ్‌రిజిస్ట్రారు లో ... అనంతపల్లి గ్రామ పంచాయితీలో, అనంతపల్లి గ్రామ ... ఆర్.ఎస్.నెం.447/2లో ... డోర్.నెం.3-42 ... తూర్పు: రాజవీధి ... ఉత్తరం: ...

జి.శ్రీదేవి B.Com., B.L.
అడ్వకేటు, తాడేపల్లిగూడెం, సెల్ నెం.9948847414

నష్టపోతున్నాం.. ఆదుకోండి

మంత్రి వనితకు రైతుల వినతి



హోం మంత్రి తానేటి వనితకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

తాళ్లపూడి: తుపాకులగూడెం రెవెన్యూ పరిధిలో బీరు ఫ్యాక్టరీ బాయిలర్ల నుంచి వెలువడుతున్న వ్యర్థాలు, పొగ, బూడిదతో పంటలు నష్టపోతున్నామని రైతులు హోం మంత్రి తానేటి వనితకు వినతిపత్రం అందజేశారు. గురువారం పోలవరం వచ్చిన సమయంలో సమీప గ్రామాల రైతులు వినతి పత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారు. రైతులు దుర్గారావు, ప్రసాద్, వెంకటరామారావు మాట్లాడుతూ గోపవరం, తుపాకులగూడెం రెవెన్యూ పరిధిలో మామిడి, జీడిమామిడి, తోటలు పాడవుతున్నాయని తెలిపారు. ఫ్యాక్టరీ నుంచి కలుషిత నీరు పంట బోదెల్లోకి వదలడం వల్ల తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని అన్నారు. 10న కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశామని, అయితే 25న కాకినాడ నుంచి కాలుష్య నియంత్రణ అధికారులు, తాళ్లపూడి తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులు వచ్చి వివరాలు సేకరించి వెళ్లారని తెలిపారు. రైతులకు న్యాయం చేయాలని బీజేపీ నాయకులు కరిబండి నాగరాజు మంత్రిని కోరారు.

అపకర్మలకు స్థలం కేటాయించాలి

కొవ్వూరు: స్థానిక గోదావరి తీరంలో అపకర్మల నిర్వహణకు స్థలం కేటాయించాలని కోరుతూ ఏపీ గాండ్ల తెలికుల కార్పొరేషన్ చైర్‌పర్సన్ సంకీన భవాని మంత్రి తానేటి వనితకు వినతిపత్రం సమర్పించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర దేవ తెలికుల సమాఖ్య అధ్యక్షుడు అద్దా వీర వెంకట్రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ నరవా అనంతరం, పశ్చిమ గోదావరి జిల్లా సంఘ అధ్యక్షుడు నాగేంద్ర కుమార్‌తో పాటు మంత్రిని కలసి వినతి పత్రం అందజేశారు. స్థలం కేటాయింపుపై అధికారులతో మాట్లాడి చెబుతానని వారికి మంత్రి తెలిపారు.

ఇళ్ల నిర్మాణానికి వేగంగా చర్యలు



నిడదవోలులో సిమెంట్ ఇటుకల తయారీ యంత్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ ఆదినారాయణ, కౌన్సిలర్లు

నిడదవోలు రూరల్: వైఎస్సార్ జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. నిడదవోలు వైఎస్సార్ జగనన్న కాలనీలో బండారు సూరిబాబు ఏర్పాటు చేసిన సిమెంట్ ఇటుకల తయారీ యంత్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకునేందుకు తక్కువ ధరలకే సిమెంట్ ఇటుకలు అందిస్తున్నామని చెప్పారు. కౌన్సిలర్లు ఎస్‌కే వజీరుద్దీన్, గోపిరెడ్డి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కేవీ పద్మావతి, హౌసింగ్ డీఈ ఎస్.చంద్రశేఖర్, ఏఈలు సీహెచ్ఎస్ సుబ్రహ్మణ్యం, సీహెచ్ రత్నగిరిష్ పాల్గొన్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

నిడదవోలు రూరల్: మండలంలోని శెట్టిపేట లాకుల వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పట్టణ ఎస్సై నాగరాజు గురువారం తెలిపారు. సుమారు 57 ఏళ్ల వ్యక్తి ఒంటిపై షర్ట్‌తో పాటు నిక్కర్ ధరించి ఉన్నాడన్నారు. మృతుడి వివరాలు తెలిస్తే పట్టణ పోలీస్ స్టేషన్ 08813-221033, 94407 96660 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

గడ్డివామి దగ్ధం

గోపాలపురం: కరిచర్లగూడెం హైస్కూల్ సమీపంలో గడ్డివామి దగ్ధమైంది. ఆ వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన రైతు బట్రెడ్డి నారాయణరావుకు చెందిన గడ్డివాము గురువారం మధ్యాహ్నం కాలిపోయింది. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. సుమారు రూ.40 వేలు నష్టం జరిగినట్లు రైతు చెప్పారు.

సారా బట్టీపై దాడి

దేవరపల్లి: దుద్దుకూరులో సారా బట్టీపై గురువారం దాడి చేసినట్టు ఎస్ఈబీ సీఐ దిమ్మల సుధ తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసి వారి నుంచి 25 లీటర్ల సారా, సైకిల్ స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. గోపాలపురం మండలం రేగులకుంట, బచ్చియ్యపాలెం, కరగపాడు, కొవ్వూరుపాడు గ్రామాల్లోని పాత నిందితులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామని చెప్పారు.

కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు



ఐ.పంగిడిలో కొత్తగా నిర్మించిన కనకదుర్గమ్మ వారి ఆలయం

కొవ్వూరు: ఐ.పంగిడి కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు వచ్చే నెల 1 నుంచి మూడో తేదీ వరకూ నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ నేత ఉప్పులూరి నానాజీ, ఉప్పులూరి రమేష్ తెలిపారు. 1991లో తమ తల్లిదండ్రులు ఉప్పులూరి రాజారావు, మీనాక్షమ్మ నిర్మించిన ఆలయానికి చేరువలో రూ.1.50 కోట్లతో నూతన ఆలయం నిర్మిస్తున్నామన్నారు. దీనిని తమ కుటుంబ సభ్యులు, దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. మే 3న ఉదయం 7.43 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందన్నారు. ఒకటో తేదీ నుంచి మూడు రోజులు పాటు నిర్వహించే హోమాలకు ప్రత్యేక యాగశాలను ఏర్పాటు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు వేచి ఉండేందుకు చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. 3న గణపతి పూజ, విగ్రహ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు. నాగదేవర సాయిబాబా, భువనేశ్వరీ అచ్చుతాంబ, ఉప్పులూరి వెంకట లక్ష్మీనరసింహారావు, వెంకటరమణ సబితాదేవి, వెంకట ఫణికృష్ణారావు, వెంకట విజయకుమారి, వెంకట రాఘవ జగదీశ్వరరావు, రత్నకుమారి, రామాయణపు శ్రీనివాసరావు, సాయిరోజా చేతుల మీదుగా ప్రతిష్ఠ మహోత్సవ పూజలు జరుగుతాయని తెలిపారు.

ఇంటర్‌లో ‘గురుకులం’ సత్తా


పిట్ల గాయత్రి


జనపరెడ్డి దుర్గా వెంకటేష్


టీఏఎన్ఎస్ఎస్ ప్రసన్న


ఎండీ అయేషా సిద్ధిఖి

గోపాలపురం: ఇంటర్ ఫలితాల్లో గోపాలపురం బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల జిల్లా ద్వితీయ స్థానం సాధించిందని ప్రిన్సిపాల్ టి.ఉమాదేవి గురువారం తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 75 మంది విద్యార్థినులకు 74 మందితో 98.6 శాతం, జూనియర్ ఇంటర్‌లో 79 మందికి 72 మంది ఉత్తీర్ణతతో 91 శాతం సాధించినట్లు వివరించారు. సీనియర్ ఇంటర్‌లో 900 మార్కులు పైగా సాధించిన విద్యార్థినులు 16 మంది, జూనియర్ ఇంటర్‌లో 400 మార్కులకు పైగా 23 మంది సాధించారన్నారు. వీరికి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

కొవ్వూరు ప్రభుత్వ కళాశాలలో..

కొవ్వూరు: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి ఏడాది 82 మంది విద్యార్థులకు 42 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 72 మందికి 42 మంది పాసయ్యారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 239 మందికి 85 మంది, రెండో ఏడాదిలో 197 మందికి 113 మంది పాసయ్యారు. సీఎస్ఈ కంప్యూటర్ సైన్స్ మొదటి సంవత్సరంలో జనపరెడ్డి దుర్గావెంకటేష్ 475 మార్కులు, ద్వితీయ ఏడాది బైపీసీ గ్రూపులో పిట్ల గాయత్రి 955 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానాల్లో నిలిచారు.

చాగల్లు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 56 శాతం, ప్రథమ సంవత్సరంలో 54 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ పావని తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో టీఏఎన్ఎస్ఎస్ ప్రసన్న 936 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీలో బి.వాణీ నాగప్రసన్న 931, బైపీసీలో సీహెచ్ అర్చన 914, సీఈసీలో టీవీవీ సత్యవాసంతి 884 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎండీ అయేషా సిద్ధిఖి 409, జి.వేణు 406 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు.

‘అన్నపూర్ణ’ ప్రతిభ



వేలివెన్ను అన్నపూర్ణ క్యాంపస్‌లో ప్రతిభ చాటిన విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ భాస్కరరామయ్య

ఉండ్రాజవరం: ఇంటర్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అన్నపూర్ణ విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ నందిగం భాస్కరరామయ్య గురువారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో వెయ్యి మార్కులకు పి.అంజలి ప్రియ 983, వై.భార్గవిదేవి 982, డి.స్నేహ మంజుషా 979 మార్కులు, సీఈసీలో డి.పూర్ణ సురేఖ 938, పి.సంధ్యాకుమారి 937, కె.సమీరా 934 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకు ఎం.భవ్యఅనూష 459, జి.శ్రీలావణ్య 457, పి.సత్యశ్రీ దుర్గా 456, ఎస్.విజయ రత్నకుమార్ 456, జూనియర్ ఇంటర్ సీఈసీలో 500 మార్కులకు కె.దుర్గాతేజశ్రీ 474, జేవీ వరహాలరాజు 469 మార్కులు పొందారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని అన్నపూర్ణ జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ నందిగం వెంకట సీతారామయ్య, ప్రిన్సిపాల్ ఏఎస్ రాజేశ్వరీ అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
తాడేపల్లిగూడెం బ్రాంచ్ (e-AB)
రైల్వే స్టేషన్ రోడ్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా,

స్వాధీనత ప్రకటన
(స్థిరాస్తి కొరకు) (రూల్ 8 (1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002లో చట్టం 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్ (e-AB) యొక్క అధీకృత అధికారిగా ... తేది.15.11.2022 న డిమాండ్ నోటీసు జారీ చేయటమైనది. ... మెస్సర్స్ శ్రీ కళా ఇంవెస్ట్‌మెంట్స్ ... రూ.1,36,31,000/- (అక్షరాలా ఒక కోటి ముప్పై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) ... 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరటమైనది.

... సెక్షన్ 13(4) క్రింద ... తేది.24.04.2023 తేదీన స్వాధీనం చేసుకున్నారని ... తెలియజేయటమైనది.

... సెక్షన్ 13 యొక్క సబ్–సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

... రూ.1,36,31,000/- (అక్షరాలా ఒక కోటి ముప్పై ఆరు లక్షల ముప్పై ఒక్క వేల రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో సహా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడేపల్లిగూడెం బ్రాంచ్ (e-AB) వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి ఐటమ్ నెం.1 : ప.గో.జిల్లా, ... ఆర్ ఎస్ నెం.8/2ఎ, 7/2బి ... శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు గారి పేరున ఉన్నది.

హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.49, ... దక్షిణం : ప్లాట్ నెం.51, పడమర : 33 అడుగుల వెడల్పు రోడ్.

ఆస్తి ఐటమ్ నెం.2 : ... ఆర్ ఎస్ నెం.8/2ఎ, 7/2బి ... శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు గారి పేరున ఉన్నది.

ఆస్తి ఐటమ్ నెం.3 : ... శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు గారి పేరున ఉన్నది.

హద్దులు : ... ప్లాట్ నెం.7, పడమర : ప్లాట్ నెం.1.

ఆస్తి ఐటమ్ నెం.4 : ... ప్లాట్ నెం.18 ... ఆర్ ఎస్ నెం.408/1 ... శ్రీ కలిదిండి లక్ష్మి నారాయణ రాజు గారి పేరున ఉన్నది.

హద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.17 ... దక్షిణం : ప్లాట్ నెం.19, పడమర : సర్వే నెం.408/1 భాగం.

తేది : 24.04.2023
స్థలం : తాడేపల్లిగూడెం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా